క్లుప్తంగా

అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించాలి



అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం విడుదల చేసిన ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: జిల్లాలో అగ్నిప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించటంతో పాటు ప్రాణ, ఆస్తి నష్ట నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించాలని ఏలూరు ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో చేపట్టే అగ్నిమాపక వారోత్సవాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఏలూరు శ్రీరామ్‌నగర్ క్యాంపు కార్యాలయంలో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం, వాల్‌పోస్టర్‌ను నాని విడుదల చేసి మాట్లాడారు. విపత్తుల సమయంలో అగ్నిమాపక సిబ్బంది సేవలను మరువలేనివన్నారు. ఏలూరు జిల్లా అగ్నిమాపక అధికారి డి.మాల్యాద్రి అగ్నిమాపక వారోత్సవాలు ఈనెల 20వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. కేంద్ర అగ్నిమాపక అధికారి వి.రామకృష్ణ, అగ్నిమాపక సిబ్బంది ఉన్నారు.

మానవత్వం సామాజిక బాధ్యత



బియ్యం, స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట) : సమాజంలో అనాథలను ఆదుకోవడం మానవత్వమని, ఈ బాధ్యతను ప్రతిఒక్కరూ విస్మరించకూడదని డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.శ్రీను, పి.వెంకటేశ్వర రావు పేర్కొన్నారు. డెమోక్రటిక్ పీఆర్‌టీయూ సేవాదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక విహాన్ చారిటబుల్ ట్రస్ట్‌లో ఆశ్రయం పొందుతున్న అనాథ బాలలకు స్వీట్లు, 50 కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో డెమోక్రటిక్ పీఆర్‌టీయూ రాష్ట్ర బాధ్యులు మరడాని అచ్యుతరావు, ఎస్.ఆజాద్, కె.సూర్యచంద్ర, ఆర్.నాగేంద్రసింగ్, కె.శ్రీను, సేవాదళ్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాహిత్య విలువలున్న 'యుద్ధం - ప్రేమ'



యుద్ధం - ప్రేమ నవలను ఆవిష్కరిస్తున్న బాపట్ల ఎంపీ నందిగం సురేష్

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): తాను రచించిన యుద్ధం - ప్రేమ నవలను బాపట్ల పార్లమెంట్ సభ్యుడు నందిగం సురేష్‌కుమార్ శుక్రవారం బాపట్లలోని ఆయన కార్యాలయంలో ప్రారంభించారని నగరానికి చెందిన రచయిత్రి యంత్రపాటి లిల్లీ ప్రియదర్శిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నవల సాహిత్య విలువలతో కూడుకుని ఉందని, ప్రస్తుత రోజుల్లో సుమారు 700 పేజీలతో కూడిన నవలను రచించడం పెద్ద సాహసమేనని ఎంపీ పేర్కొన్నట్టు తెలిపారు.

విజయవంతంగా ఇంటింటా ధ్యానం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): బ్రహ్మర్షి సుభాష్ పత్రి ఆశీస్సులతో కనకాల వరలక్ష్మి సంకల్పంతో నగరంలో ప్రారంభించిన 108 రోజుల ఇంటింటా ధ్యానం కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. శుక్రవారం 104వ రోజు స్థానిక వన్ టౌన్‌లో పెరుగు చెట్టు వద్ద శ్రీరామ్ కోచింగ్ సెంటర్ బూర్లగడ్డ లక్ష్మి నివాసంలో ధ్యానం, సత్సంగము అద్భుతంగా నిర్వహించారు. కొత్తవారికి ధ్యానం పరిచయం చేసి, సత్సంగం ద్వారా మానసిక ప్రశాంతత చేకూర్చడమే లక్ష్యంగా ఇంటింటా ధ్యానం కార్యక్రమం నిర్వహిస్తున్నామని కనకాల వరలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ పిరమిడ్ మాస్టర్ మాజేటి శ్యామల, కూర్మాల లక్ష్మి, నామగిరి మంజులత తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో ఉచిత సేవలు

ఏలూరు టౌన్: జిల్లాలోని ప్రజలంతా ప్రభుత్వ ఆసుపత్రుల్లోని ఉచిత సేవలను వినియోగించుకోవాలని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డి.ఆశ అన్నారు. ఏలూరు టైటస్ నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ 5వ వార్షికోత్సవం సందర్భంగా హెల్త్ మేళా నిర్వహించారు. ప్రజలకు ప్రభుత్వ వైద్య సేవలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏలూరు కోఆప్షన్ సభ్యుడు మున్నుల జాన్‌గురునాథ్, కార్పొరేటర్ తంగిరాల అరుణ, డివిజన్ కన్వీనర్ తోటకూర కిషోర్, జిల్లా మలేరియా అధికారి పీఎస్ఎస్ ప్రసాద్, జిల్లా ప్రోగ్రామింగ్ మెడికల్ ఆఫీసర్ బీఎస్ జ్యోతి, హెచ్‌డబ్ల్యూసీ మెడికల్ ఆఫీసర్ పూర్ణచంద్రరావు, అసిస్టెంట్ మలేరియా అధికారి జె.గోవిందరావు, ఎంపీహెచ్ఈఓ ప్రభాకర్, రవికుమార్, హెల్త్ సూపర్‌వైజర్స్ కృష్ణ, సాగర్, సుబ్రహ్మణ్యం, నరేంద్ర, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు ఉన్నారు.



పాత బస్టాండ్ సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జేసీ లావణ్య వేణి



ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో నినదిస్తున్న నాయకులు



ఏఆర్‌డీజీకే పాఠశాలలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న వైఎస్సార్‌టీఎఫ్ నాయకులు

అంబేడ్కర్ ఆశయాలను సాధిద్దాం

● వాడవాడలా జయంతి వేడుకలు ● నివాళులర్పించిన అధికారులు, నాయకులు

ఏలూరు (టూటౌన్): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి అన్నారు. శుక్రవారం వాడవాడలా అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జేసీ లావణ్య వేణి, డీఆర్‌ఓ ఏవీఎస్ మూర్తి, డీఆర్డీ పీడీ విజయరాజు, మెప్మా పీడీ ఇమ్మానియేలు, మున్సిపల్ కమిషనర్ ఎస్ వెంకటకృష్ణ, దళిత నాయకులు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

● బీసీ హక్కుల సాధన పోరాట వేదిక కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకురాలు గుత్తుల బాల త్రిపుర సుందరి, గుత్తుల దుర్గాప్రసాద్, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు ఉద్దపల్లి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

● అంబేడ్కర్ స్టడీ సర్కిల్, మాల మహానాడు కార్యాలయాల్లో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సాంఘిక సంక్షేమ శాఖ జేడీ ఎస్.మధుసూదనరావు మాట్లాడుతూ అంబేడ్కర్ ప్రపంచ మేధావని గుర్తు చేశారు. స్టడీ సర్కిల్ ఉపాధ్యక్షులు దాసరి రమేష్ బాబు, సభ్యులు, మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.

● నరసింహారావుపేటలోని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు, పల్లా యేసేబు, వెంపా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

● తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు జాలా బాలాజీ, కొసలం ప్రమీలా రాణి, పెంటా బుజ్జి, నక్కా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

● బీజేపీ ఏలూరు అసెంబ్లీ కన్వీనర్ గాది రాంబాబు, కోకన్వీనర్ బాడిత నారాయణరావు ఆధ్వర్యంలో బాలయోగి సైన్స్‌పార్కు వద్ద, గ్జేవియర్ నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద బీజేపీ పశ్చిమ మండల అధ్యక్షులు నడపన దానభాస్కరరావు ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు.

● అంబేడ్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి పిలుపు నిచ్చారు. వరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి పి.కిషోర్, నాయకులు కె.శ్రీనివాస్, బి.సోమయ్య, పి.రామకృష్ణ, ఎ.శ్యామలరాణి, కె.విశ్వనాథం, వి.సాయిబాబు, బి.జగన్నాథరావు, వీవీవీఎస్ ప్రసాద్, ఎం.రామాంజనేయులు, వి.కృష్ణారావు పాల్గొన్నారు.



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన ఎంపీపీ, అధికారులు



విద్యుత్ భవన్‌లో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అధికారులు



ఎస్సీ, ఎ స్టీ ప్రొటెక్షన్ రైట్స్ సొసైటీ ఆధ్వర్యంలో..



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన ఎన్‌వైకే అధికారి కిషోర్



సీపీఎం జిల్లా కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



ఆర్టీసీ బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిత్యావసరాల పంపిణీ

● ఎస్సీ, ఎస్టీ బహుజన రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ ఆధ్వర్యంలో మేతర అశోక్ కుమార్ అధ్యక్షతన అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ జిల్లా కమిటీ సభ్యులు మేతర అజయ్ బాబు మాట్లాడారు. కార్పొరేటర్ లక్ష్మణరావు, మెల్లిపాక వెంకన్న, పాలిమేర సురేష్, నమ్మిన నాగార్జున, చౌటుపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దళిత వర్గాలకు వరం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): విద్యుత్ భవన్‌లో ఈపీడీసీఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం దళిత వర్గాలకు వరమని సాల్మన్‌రాజు అన్నారు. విద్యుత్ ఓసీ ఉద్యోగుల అసోసియేషన్ డిస్కమ్ ప్రధాన కార్యదర్శి తురగా రామకృష్ణ, డిస్కం ఎస్సీ, ఎస్టీల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ సాయి బాబా మాట్లాడారు. అధికారులు ఎం.ఝాన్సి, టి.శశిధర్, బలుసు బాబు పాల్గొన్నారు.

● ఆర్టీసీ డిపోలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎన్‌వీఆర్ వరప్రసాద్ మాట్లాడారు. నగరంలోని అనాథాశ్రమం, వికలాంగుల ఆశ్రమంలో నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఏలూరు డిపో మేనేజర్ బి. వాణి, బహుజన ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఆనందయ్య, ప్రధాన కార్యదర్శి ఆర్.పాలు తదితరులు పాల్గొన్నారు.

● పీఆర్‌టీయూ జిల్లా కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు పువ్వుల ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి కేవీవీ సుబ్బారావు, రాష్ట్ర కార్యదర్శి పి.ఏ సురాజు, రాష్ట్ర కౌన్సిలర్ ధర్మారావు పాల్గొన్నారు.

● తాపీమేస్త్రి కాలనీలో సమరసత వేదిక ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. అమీనాపేట సైన్స్ పార్కు వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలా - పర్యవసానాలు జస్టిస్ రంగనాథ్ మిశ్రా కమిషన్ నివేదిక అంశాలతో కూడిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, సమరసత వేదిక ముఖ్య సలహాదారు మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

● కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజనాల రామ్మోహనరావు అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు దండుబోయిన చంద్రశేఖర్, గూడ రంగబాబు, లంకా రామ్మోహన్, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ తదితరులు పాల్గొన్నారు.

● ఏఆర్‌డీజీకే పాఠశాలలో వైఎస్సార్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుక నిర్వహించారు. వైఎస్సార్ టీఎఫ్ రాష్ట్ర నాయకుడు గెడ్డం సుధీర్, డీసీఈబీ కార్యదర్శి ఎ.సర్వేశ్వరరావు, వడ్లమూడి రామ్మోహన రావు, ప్రధానోపాధ్యాయురాలు డి.షారోను, వీకే జై కుమార్ పాల్గొన్నారు.

● రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఎండీ కె.సాయి రోహిత్, ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.మధుబాబు పాల్గొని మాట్లాడారు. అంబేడ్కర్ భవిష్యత్ తరాలకు మార్గదర్శి అన్నారు. వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన

ఏలూరు రూరల్: రాష్ట్రంలో అంబేడ్కర్ ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా పాలన సాగుతోందని ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం ఏలూరు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆయనతోపాటు ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం సరళకుమారి, సూపరింటెండెంట్ సుజాత అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పంచాయతీరాజ్ ఏఈ కృష్ణమోహన్, ఏపీఓ కిషోర్, విజయ్, సిబ్బంది పాల్గొన్నారు.

● కొల్లేరు గ్రామం పైడిచింతపాడులో సర్పంచ్ ముంగర తిమోతి, వైఎస్సార్‌సీపీ నాయకులు ముంగర సంజీవ్‌కుమార్, పల్లెం రాజు తదితరులు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. యాళ్ల భూషణంరాజు తదితరులు పాల్గొన్నారు.

● రివర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గొల్లాయిగూడెం రాజీవ్ గృహ కల్ప కాలనీలో నివాసం ఉంటున్న యానాదుల మధ్య అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ సభ్యులు, యానాదుల పిల్లలతో కలిసి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మిఠాయిలు పంచారు. ట్రస్ట్ చైర్మన్ కాటూరి సుధాకర్ పాల్గొన్నారు.

● బీఆర్ అంబేడ్కర్ త్యాగాల వల్ల దేశంలో అణగారిన ప్రజలు సమ న్యాయం పొందగలుగుతున్నారని తహసీల్దార్ బి.సోమశేఖర్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ చలపతి, సిబ్బంది పాల్గొన్నారు.

● దొండపాడు బధిరుల పాఠశాలలో ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంచారు.

● అంబేడ్కర్ కృషి వల్ల సమసమాజం ఏర్పాటుకు మార్గం సుగమమైందని ఉమ్మడి జిల్లా నెహ్రూ యువకేంద్రం అధికారి దూలం కిషోర్ అన్నారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ఏలూరు ఎస్సీ, ఎస్టీ, బీసీ సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వద్ద అంబేడ్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. మేతర అజయ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కార్యాలయంలో..

ఏలూరు టౌన్: నేటితరం సమాజానికి స్ఫూర్తి ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి అన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ కార్యాలయంలో అంబేడ్క చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్‌క్రాస్ కార్యదర్శి బి.బెన్నీ, ఏఎస్ఎం నర్సింగ్ స్కూల్ చైర్‌పర్సన్ బి.పద్మజావాణి, ప్రిన్సిపాల్ వై.దెబోరా పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

● ఏలూరు రూరల్ గ్రామాల్లో అభివృద్ధి పరుగులు
● నాలుగేళ్లలో రూ.281.60 కోట్లు మంజూరు

ఏలూరు రూరల్: ఏలూరు మండల గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. నాలుగేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ పథకాల కోసం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేస్తోంది. గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీలు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, తాగునీటి చెరువులు, పాలన భవనాలతో మౌలిక వసతులు ఏర్పాటవుతున్నాయి. పట్టణాలకు దీటుగా గ్రామాలు అభివృద్ధి సాధిస్తున్నాయి. ఏలూరు మండలం దెందులూరు నియోజకవర్గంలో 15 గ్రామాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నారు. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం, పాఠశాల అభివృద్ధి, పాలనా భవనాలు మొత్తం 404 పనులు చేపట్టి రూ.106.40 కోట్లు ఖర్చు చేశారు. పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థిక స్వాలంబనకు అమ్మఒడి, వైఎస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ, పెన్షన్ కానుక, చేయూత, పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ తదితర 26 సంక్షేమ పథకాల ద్వారా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రూ.175.20 కోట్లు అందించడం విశేషం. పంచాయతీ, జెడ్పీ, మండల పరిషత్ వ్యవస్థలు ఏర్పడిన తర్వాత ఇంత మొత్తం ఏ ప్రభుత్వమూ వెచ్చించలేదు.



మాదేపల్లిలో నిర్మించిన ట్యాంక్, సంప్



మాదేపల్లి తాగునీటి చెరువు చుట్టూ కట్టిన ప్రహరీ

నాలుగేళ్లలో సంక్షేమం ఇలా..

4,829 మందికి అమ్మఒడి పథకం ద్వారా రూ.17.71 కోట్లు, 4,659 మందికి రైతు భరోసా ద్వారా రూ.4 కోట్లు, 10,770 మందికి రూ.2.50 కోట్లు సున్నా వడ్డీ, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక ద్వారా రూ.11.16 కోట్లు, 1313 మందికి సుమారు రూ.2.30 కోట్ల విలువ చేసిన ఇళ్ల స్థలాలను పొందారు.

అభివృద్ధి ఇలా..

రూ.20 కోట్లతో చేపట్టిన కైకులూరు రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. 53 పంచాయతీ రోడ్లను రూ.10.40 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. రూ.4.40 కోట్లతో 11 సచివాలయ, రూ.2.39 కోట్లతో 11 ఆర్బీకే, రూ.1.55 కోట్లతో 9 వైఎస్సార్ క్లినిక్ భవన నిర్మాణాలు చేపట్టారు. రూ.5.50 లక్షలతో గ్రామాల్లో డ్రెయినేజీ వ్యవస్థ, రూ.3.22 కోట్లతో జల జీవన్ మిషన్ ద్వారా సుమారు 10 వేల ఇళ్లకు కుళాయి కనెక్షన్లకు ఖర్చుచేశారు. నాడు-నేడు ఫస్ట్ ఫేస్‌లో రూ.2.06 కోట్లు, సెకండ్ ఫేస్‌లో రూ.1.95 కోట్లతో మొత్తంగా 21 స్కూల్స్ అభివృద్ధి చేస్తున్నారు. రూ.16 కోట్ల రూర్బన్ నిధులతో సీసీ రోడ్లు నిర్మిస్తున్నారు.



శ్రీపర్రు వద్ద పంటచేలకు రక్షణగా నిర్మించిన రివెట్‌మెంట్ వాల్

అభివృద్ధే లక్ష్యం



ప్రభుత్వం నిర్దేశించిన అభివృద్ధికి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కృషి చేస్తున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి అభివృద్ధి పనుల కోసం రూ.కోట్లు నిధులు మంజూరు చేయించారు. ఈ మొత్తంతో తాగునీరు, రోడ్లు, డ్రెయినేజీలను అభివృద్ధి చేస్తున్నారు. గ్రామాల్లో పనులు వేగంగా నిర్వహిస్తున్నారు.

– పెనుమత్స శ్రీనివాసరాజు, ఎంపీపీ

చురుగ్గా పనులు



గ్రామాల్లో రోడ్లు, డ్రెయినేజీ పనులు 90 శాతం పూర్తి చేశాం. సచివాలయ భవన నిర్మాణాలు 50 శాతం పూర్తయ్యాయి. ఆర్బీకే కేంద్రాల పనులు కొనసాగుతున్నాయి. అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ప్రతివారం పనుల పూర్తి సమాచారం అందించాలని సచివాలయ ఉద్యోగులను ఆదేశించాం. నిర్దేశించిన లక్ష్యాల సాధనకు కృషి చేస్తున్నాం.

– కృష్ణమోహన్, పీఆర్‌ఏఈ

సమాజాభ్యున్నతికి కృషి చేయాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): మహాత్మ జ్యోతిబా పూలే, బీఆర్ అంబేడ్కర్‌లు చూపిన బాటలో ఉపాధ్యాయులు మహిళా అభ్యున్నతి, సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్సీలు షేక్ సాబ్జి, కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. జ్యోతిబాపూలే, అంబేడ్కర్‌ల జయంతి సందర్భంగా ఏలూరు యూటీఎఫ్ కార్యాలయంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన జిల్లా మహిళా చైతన్య సదస్సులో వారు మాట్లాడారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాలన్నారు. రాజ్యాంగం సామాజిక న్యాయం అనే అంశంపై మాట్లాడిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు రాజ్యాంగంలోని అనేక అంశాలకు నేటి ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని, ప్రభుత్వ రంగాలను కాపాడుకోవాలన్నారు. ప్రధాన వక్త ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని సూచించారు. జిల్లా అధ్యక్షుడు ఆర్ రవికుమార్, గౌరవాధ్యక్షుడు ఎంవీ శ్యాంబాబు, ప్రధాన కార్యదర్శి పీవీ నరసింహారావు, అసోసియేట్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శులు బి.అనురాధ, ఎస్.సుధారాణి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ మాట్లాడారు. జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లాలోని 28 శాఖల ప్రధాన నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సాబ్జి

ప్రమాదంలో పడిన ప్రజాస్వామ్యం

ఏలూరు (టూటౌన్): బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పేర్కొన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక, మతోన్మాద కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలపై చేపట్టిన ప్రచార భేరీ యాత్రను ప్రారంభించారు. తొలుత అంబేడ్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు సీపీఎం ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్, సీపీఐ నగర కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్, రవి, కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్నారు. మోదీ - అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ కూటమి ప్రజల మధ్య మత విద్వేషపు చిచ్చు రాజేస్తోందని విమర్శించారు. అదాని, అంబాని లాంటి అతి సంపన్నులకు దేశ సంపదను దోచిపెడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజల సంపదగా ఉన్న బ్యాంకులిష్, ప్రజల పన్నులతో నిర్మించిన ప్రభుత్వ రంగ పరిశ్రమల్ని, ఓడరేవుల్ని ఆఖరికి వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్ సంస్థలకు బీజేపీ కట్టబెడుతోందని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, సీపీఎం నాయకులు కె.శ్రీనివాస్, పీవీ రామకృష్ణ, ఎ.శ్యామల రాణి పాల్గొన్నారు.

ఆర్ఎంఎస్ కాలనీవాసుల కృతజ్ఞతలు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): స్థానిక రామచంద్ర రావుపేటలోని ఆర్ఎంఎస్ కాలనీలో రూ.30 లక్షల వ్యయంతో పార్కును ఆధునీకీకరించి అందుబాటులోకి తీసుకొచ్చిన ఎమ్మెల్యే ఆళ్ల నాని, ఎంపీ కోటగిరి శ్రీధర్‌లకు కాలనీవాసులు, ఆర్ఎంఎస్ కాలనీ రెసిడెన్సి అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.ఫ్రాన్సిస్, కార్యదర్శి హెచ్ఎస్‌వీఆర్ మూర్తి తదితరులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. పార్కు ఆధునీకరణకు సహకరించిన ఇడా చైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరి, నగర మేయర్ షేక్ నూర్జహాన్, కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.